## గ్రాట్యుటీ ఉద్యోగి హక్కు

- సర్కార్ ఔదార్యం కానేకాదు
- స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): గ్రాట్యుటీ ఉద్యోగి హక్కు అని, అదేమీ మేనేజ్‌మెంట్ ఇచ్చేది కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పెంచిన సీలింగ్ ప్రకారం ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులంటూ పీఎఫ్ అప్పిలేట్ అథారిటీ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)వేసిన అప్పీళ్లపై జస్టిస్ సూరేపల్లి నంద ఇటీవల తీర్పు చెప్పారు. వందల సంఖ్యలో ఉద్యోగులు 2007 నుంచి 2010 మధ్య రిటైర్ అయ్యారు. వాళ్లకు గ్రాట్యుటీ సీలింగ్ పరిమితి రూ.3.5 లక్షలు కాకుండా రూ.10 లక్షలు చెల్లించాలని పీఎఫ్ అప్పిలేట్ అథారిటీ తీర్పు చెప్పింది. ఈ వాదనలను ఉద్యోగుల తరపు న్యాయవాది పీవీ కృష్ణయ్య వ్యతిరేకించారు. వాదనల అనంతరం హైకోర్టు.. పీఎఫ్ అప్పిలేట్ అథారిటీ తీర్పు ప్రకారమే గ్రాట్యుటీ చెల్లించాలని ఇప్పటికే చెల్లించిన మొత్తం మినహా మిగిలిన నగదును వడ్డీతో చెల్లించాలని తీర్పు వెలువరించింది.

## భవనంపై నుంచి పడి వలస కూలి మృతి


మల్లేశ్ (ఫైల్)

నారాయణపేట, జూలై 8: పొట్టకూటి కోసం ముంబయికి వెళ్లిన నారాయణ పేట జిల్లా కేంద్రానికి చెందిన యువకుడు సోమవారం ప్రమాదవశాత్తు 19 అంతస్తుల భవనంపై నుంచి కిందపడి మృతి చెందాడు. నారాయణపేటకు చెందిన మోనప్ప గుట్ట కురువగేరి వీధికి చెందిన కటిగేరి మల్లప్ప అలియాస్ బూరెల మల్లప్ప, వెంకటమ్మకు ఇద్దరు కుమారులు. చిన్న కొడుకు ఇంటి వద్దనే ఉంటూ పాల వ్యాపారం చేస్తుండగా.. పెద్ద కొడుకు మల్లేశ్ పదేండ్ల నుంచి మహారాష్ట్రలోని ముంబయిలో దహిసర్‌లో సెంట్రింగ్ పనులు చేస్తుండేవాడు. సోమవారం ఉదయం ఇంటికి ఫోన్ చేసి మూడ్రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, పనికి కూడా వెళ్లడం లేదని తల్లికి చెప్పాడు. అంతలోనే 11 గంటల సమయంలో భవనం సెంట్రింగ్ కట్టెల మీద నుంచి కిందపడిపోయాడు. అక్కడే ఉన్న కూలీలు దవాఖానకు తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. తోటి కూలీలు తమకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

## డిఫాల్ట్ బెయిల్ కోసం కవిత పిటిషన్

**విచారణ శుక్రవారానికి వాయిదా**

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో డిఫాల్ట్ బెయిల్ కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో జూన్ 7న సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌లో తప్పులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో కవితను బెయిల్‌పై విడుదల చేయాలని ఆమె తరపు న్యాయవాదులు రౌస్ ఎవెన్యూ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీంతో కవిత పిటిషన్‌పై గురువారంలోగా కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐని ఆదేశించిన కోర్టు.. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. సీబీఐ చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కూడా శుక్రవారమే విచారణ జరుపుతామని స్పష్టం చేసింది.

## జేఎల్ జీఆర్ఎల్ విడుదల

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : జూనియర్ లెక్చరర్స్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్ఎల్)ను టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసింది. సబ్జెక్టుల వారీగా జీఆర్ఎల్‌ను ప్రకటించింది. త్వరలోనే 1 : 2 నిష్పత్తి జాబితాను విడుదల చేస్తామని, వికలాంగులకు 1: 5నిష్పత్తిలో ఎంపిక చేసి ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపింది. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్తులోని గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాల పీఎస్ఎల్‌ను వెబ్‌సైట్‌లో పెట్టింది.

## డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

**డీజీపీ రవిగుప్తా**

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ బ్యూరో, జూలై 8 (నమస్తే తెలంగాణ) : డ్రగ్స్ వినియో గాన్ని ప్రోత్సహించే పబ్బులు, బార్లు, క్లబ్బులపై కఠిన చర్యలు చేపడతామని డీజీపీ రవిగుప్తా సోమవారం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. వాటి నిర్వాహకులను, డ్రగ్స్ సరఫరాదారు లను జైలుకు పంపడంతోపాటు వారి ఆస్తులను సీజ్ చేస్తామని తెలిపారు. టీనేజ్ పిల్లలని తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూండాలని తెలంగాణ పోలీసు శాఖ ఎక్స్ వేదికగా విన్నవించింది. మంచి-చెడుకు తేడా తెలియని వారికే కొన్ని ముఠాలు డ్రగ్స్‌ను ఎరగా వేస్తున్నాయని పేర్కొంది. ఈ విషయంలో ఏదైనా అనుమానంగా వెంటనే డయల్ 100కి కాల్ చేయాలని సూచించింది.

# బురహాన్‌పల్లి మాజీ సర్పంచ్ దారుణ హత్య

- ఇంట్లోనే హతమార్చిన దుండగులు
- ఘటనాస్థలిని సందర్శించిన వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్
- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిపై అనుమానం
- పాత కక్షలు, భూ తగాదాలు, వర్గ పోరే కారణం?


సూదుల దేవేందర్‌రావు (ఫైల్)


రక్తపు మడుగులో దేవేందర్‌రావు మృతదేహం


మృతుడి బంధువులతో మాట్లాడుతున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

రాయపర్తి, జూలై 8 : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బూరహాన్‌పల్లి మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్‌రావు సోమవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యారు. అతని ఇంట్లోనే దుండగులు అతి కిరాతకంగా హతమార్చడంతో రక్తపు మడుగులో పడి ఉన్నాడు. మృతుడి కుమారుడు సూదుల నితిన్‌రావు ఫిర్యాదు మేరకు వర్ధన్నపేట సీఐ జీడి సూర్య ప్రకాశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. బురహాన్‌పల్లికి చెందిన తాజా మాజీ గ్రామ సర్పంచ్ సూదుల దేవందర్‌రావు (56) నర్సంపేట పట్టణానికి చెందిన ప్రకాశ్ అనే వ్యక్తి వద్ద రూ. 4 లక్షలకు ఎకరం చొప్పున 3 ఎకరాల భూమిని ఇదే గ్రామంలో కొనుగోలు చేసి కొంత సొమ్మును ముట్టజెప్పాడు. రెండో కిస్తీ డబ్బులు చెల్లించే సమయానికి స్థానిక సంస్థల (2019లో సర్పంచ్) ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో దేవేందర్‌రావు బీఆర్ఎస్ బలపర్చడంతో సర్పంచ్‌గా గెలుపొందాడు. దేవేందర్‌రావుపై కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పల్లె మల్లేశ్ ఓడిపోవడంతో ఇరువురి మధ్య రాజకీయ వైరం ప్రారంభమైంది. దేవేందర్‌రావు సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాత భూ యాజమాని ప్రకాశ్‌కు రెండో కిస్తీ డబ్బులు చెల్లించకపోవడంతో అతడు భూమి రిజిస్ట్రేషన్, పట్టాలు చేయించలేదు. దీంతో పలుమార్లు గ్రామంలో పంచాయతీలు జరిగాయి. ఈ క్రమంలో దేవేందర్‌రావు ప్రత్యర్థి పల్లె మల్లేశ్‌కు ప్రకాశ్ తన మూడెకరాల భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్, పట్టాలు చేయించాడు. ఈ విషయం తెలవడంతో దేవేందర్‌రావు, మల్లేశ్‌కు మధ్య గొడవలు తారాస్థాయికి చేరాయి. తాను కొనుగోలు చేసిన భూమిని మల్లేశ్ ఎట్లా కొనుగోలు చేస్తాడని గొడవకు దిగడంతోపాటు పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, ఇరు వర్గాల పెద్ద మనుషుల సహకారంతో భూ యాజమాని ప్రకాశ్ తాను తీసుకున్న డబ్బులకు అదనంగా రూ.12 లక్షలు దేవేందర్‌రావుకు ఇవ్వాలని తీర్మానించినప్పటికీ అతడు ఒప్పుకోలేదు.

### మల్లేశ్‌పై హత్యాయత్నం..

భూ క్రయ విక్రయాల గొడవలను మనసులో పెట్టుకున్న సర్పంచ్ దేవేందర్‌రావు గతేడాది అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఇంటికి వెళ్తున్న మల్లేశ్‌ను ఇంటికి పిలుచుకొని మద్యం తాగించి తన అనుచరులతో కలిసి తీవ్రంగా కొట్టాడు. మల్లేశ్ చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత దేవేందర్‌రావు తన కారులో గ్రామ శివారులో ఉన్న ఇంటి వద్ద మల్లేశ్‌ను పడేసి వెళ్లిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని దవాఖానకు తరలించి చికిత్స అందించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అనంతరం మల్లేశ్ కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడంతో కొంత కాలం పాటు దేవేందర్‌రావు జైలు జీవితం గడిపి ఇటీవలనే విడుదలయ్యాడు.

### కాంగ్రెస్‌లో తీవ్రమైన వర్గ పోరు..

ఇటీవల సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరుదామనుకున్న దేవేందర్‌రావును పార్టీలోకి తీసుకోవద్దంటూ మల్లేశ్ పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి చెప్పించాడు. దీంతో పార్లమెంట్ ఎన్నికల ముందు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన దేవేందర్‌రావు తాను కడియం కావ్య గెలుపునకు కృషి చేస్తానని తెలిపి కాంగ్రెస్‌లో చేరాడు. మండలంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న దేవేందర్‌రావును చూసి తట్టుకోలేని మల్లేశ్ తన అనుచరులతో కలిసి ఆదివారం రాత్రి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సూదుల దేవేందర్‌రావును హత్య చేసినట్లు సమాచారం. సోమవారం తెల్లవారుజామున రక్తపు మడుగులో పడి ఉన్న దేవేందర్‌రావును గ్రామస్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు నితిన్‌రావు తన తండ్రిని గ్రామానికి చెందిన పల్లె మల్లేశ్, అతని కుమారుడు మురళి హత్య చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### హత్యపై అనుమానాలు..

దేవేందర్‌రావు హత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంట్లో ఒంటరిగా పడుకున్న దేవందర్‌రావు తలుపు తెరిచి ఉండటం, ఎప్పుడూ అరుస్తూ చలాకీగా ఉండే ఆయన పెంపుడు కుక్క మగతగా ఉండటం, ఇంట్లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలకు సంబంధించిన కంప్యూటర్, సీపీయూలను ధ్వంసం చేయడం, ఇంట్లో ఉన్న బీరువా, దుస్తులు చిందరవందరగా పడేసి ఉండడంపై గ్రామస్తులు పలు రకాలు చర్చించుకుంటున్నారు. దేవేందర్‌రావు పెంపుడు కుక్కపై నిందితులు మత్తు ప్రయోగం చేసి ఉంటారని అనుమానిస్తున్నారు.

### మల్లేశ్ ఇంటికి తీసుకెళ్లిన పోలీసు జాగిలం

దేవేందర్‌రావు హత్యను ఛేదించడానికి ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీంతోపాటు డాగ్ స్క్వాడ్‌ను పోలీసులు రప్పించారు. ఈ క్రమంలో దేవేందర్‌రావు మృతదేహం చుట్టూ తిరిగి బయటకు వచ్చిన జాగిలం నిందితుడిగా అనుమానిస్తున్న పల్లె మల్లేశ్ ఇంటికి చేరుకుని ఆగిపోయింది. కాగా ఘటనాస్థలాన్ని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట సీఐ జీడీ సూర్యప్రకాశ్‌తో కలిసి సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కేసును సాధ్యమైనంత తొందరలోనే ఛేదించి నిందితులను అరెస్ట్ చేస్తామన్నారు. దేవేందర్‌రావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా రాయపర్తి, వర్ధన్నపేట, జఫర్‌ఘడ్ ఎస్సైలు వడ్డే సందీప్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, రవి, స్థానిక ఏఎస్సై పళ్లకొండ సదానందం, సిబ్బంది తూళ్ల సంపత్‌కుమార్, గొల్లెన రమేశ్, కత్తుల శ్రీనివాస్, సుమన్ బందోబస్తు నిర్వహించారు.

## ఎస్సై మృతికి కారకులను బర్తరఫ్ చేయాలి

ఖైరతాబాద్, జూలై 8 : అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైన అధికారులు, సిబ్బందిని వెంటనే బర్తరఫ్ చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు డిమాండ్ చేశారు. నవీన్‌నగర్‌లోని మాలమహానాడు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ఎస్సై స్థాయికి ఎదిగారని చెప్పారు. అశ్వారావుపేటలో విధులు నిర్వహిస్తుండగా, సీఐ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఆయన మృతితో తల్లిదండ్రులు, భార్య, పిల్లలు పెద్ద దిక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మృతికి కారకులైన అధికారులు, సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు. శ్రీనివాస్ మృతికి కారకులను సర్వీస్ నుంచి తొలగించాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ రాంచందర్ డిమాండ్ చేశారు.

## ఇసుక టిప్పర్‌ను వదిలిపెట్టేందుకు లంచం

- రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ చిక్కిన హవేళీఘనాపూర్ ఎస్సై
- మధ్యవర్తి ద్వారా తీసుకుంటూ పట్టుబడిన ఆనంద్‌గౌడ్


ఏసీబీకి పట్టుబడిన ఎస్సై ఆనంద్‌గౌడ్

మెదక్‌రూరల్, జూలై 8: అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్న టిప్పర్‌ను వదిలిపెట్టేందుకు మెదక్ జిల్లా హవేళీ ఘనాపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ లంచం డిమాండ్ చేశారు. సోమవారం మధ్యవర్తి నుంచి రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ మీడియాతో మాట్లాడుతూ.. మెదక్ పట్టణానికి చెందిన పూలగంగాధర్ టిప్పర్ ఈ నెల 29న ఇసుకను తరలిస్తూ పట్టుబడింది. దీంతో టిప్పరు వదిలిపెట్టేందుకు ఎస్సై ఆనంద్‌గౌడ్ రూ.50 వేలు డిమాండ్ చేయగా రూ.20 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ కేసులో పూలగంగధర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మధ్యవర్తి మస్తాన్ అనే వ్యక్తి హవేళీఘనాపూర్ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చి డబ్బులు తీసుకెళ్లి ఎస్సై ఆనంద్‌గౌడ్‌కు ఇవ్వగా పట్టుకొని విచారణ చేపడుతున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

## న్యాయవాది అరెస్ట్ అప్రజాస్వామికం

**బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఖండన**

భద్రాచలం, జూలై 8 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది ఏవీ కృష్ణప్రసాద్ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఖండించారు. జ్యూడీషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంఖ్వార్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చైతన్య మాట్లాడుతూ.. 2021లో కూనవరానికి చెందిన చెక్కా దేవి కేసు విషయంలో కృష్ణప్రసాద్‌కు, ఆమెకు మధ్య పొరపొచ్చాలు వచ్చాయని, దీంతో జూలై 3న ఆమె స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు శుక్రవారం ఆయనను అరెస్ట్ చేశారని తెలిపారు. అరెస్ట్ చేయడానికి కృష్ణప్రసాద్ ఇంటికి వచ్చిన పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని విమర్శించారు. దీనిపై న్యాయవాదులు న్యాయమూర్తికి విన్నవించడంతో పోలీసులపై ఎఫ్ఐఆర్‌కు ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం కృష్ణప్రసాద్ భద్రాచలం సబ్ జైలులోనే ఉన్నట్టు చెప్పారు.

# సికాస మాజీ నేత అరెస్ట్

మొదటిపేజీ తరువాయి...

అందించడంతో చాలామంది విప్లవ సంఘాల నాయకులు, సభ్యులు లొంగిపోగా వారికి సర్కారు చేయూతనిచ్చింది. ఈ క్రమంలో చాలా మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. తాజాగా రమాకాంత్ అరెస్టుతో లొంగిపోయిన మావోయిస్టులు, సానుభూతిపరులు, విప్లవ సంఘాల నాయకుల్లో అలజడి మొదలైంది. పోలీసులు చెబుతున్నది నిజమే అయితే రమాకాంత్‌ను ముందుగా మందలించాల్సిందని, అలాంటిదేం లేకుండానే నేరుగా అరెస్టు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రమాకాంత్ అరెస్టుతో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన మొదలైంది. సికాస కార్యకలాపాలపై నిఘా, రమాకాంత్ అరెస్టు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది.

### కరపత్రాలు పంచుతుండగా అరెస్ట్ చేశాం : ఏసీపీ

ఫర్టిలైజర్‌సిటీ/జమ్మికుంట/రామకృష్ణాపూర్ : మావోయిస్టు నేత మహ్మద్ హుస్సేన్ (అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్)ను సోమవారం మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని ఆర్‌కే 1గని రోడ్‌లో అరెస్ట్ చేసినట్టు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ రవికుమార్ సోమవారం తెలిపారు. రెండు నెలలుగా మావోయిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో సికాస (సింగరేణి కార్మిక సమాఖ్య ) పునర్నిర్మాణం కోసం రమాకాంత్ కృషి చేస్తున్నాడని సమాచారం ఉందని, రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశామని చెప్పారు. మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరులకు కరపత్రాలు పంచుతున్నట్టు తెలిసిందన్నారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ జీ రాజశేఖర్ సిబ్బంది సోమవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆర్‌కే 1 గని రోడ్‌లో బ్యాగ్‌తో ఉన్న వ్యక్తి వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్టు చెప్పారు. అతడిని తనిఖీ చేస్తే మావోయిస్టుల పేరుతో పోస్టర్లు, కరపత్రాలు లభించాయని, అదుపులోకి తీసుకొని విచారిస్తే జమ్మికుంటకు చెందిన మహ్మద్ హుస్సేన్ అని తేలిందని వివరించారు.

### సింగరేణి కార్మికుడి నుంచి మావోయిస్టుగా..


మహ్మద్ హుస్సేన్ 1978 నుంచి 1981 వరకు కేకే-2 గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేసి ఉద్యోగానికి రాజీనామా చేసి మావోయిస్టు పార్టీలో చేరాడు. ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్‌గా ఎదిగాడు. మావోయిస్టు అనుబంధ సంఘమైన సింగరేణి కార్మిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడిగా, సీవోగా పనిచేశాడు. 2009లో ఝార్ఖండ్‌లో అరెస్టయి 2013 వరకు జైలు జీవితం గడిపాడు.

### ఎందుకు తీసుకెళ్లారో చెప్పాలి : మానవ హక్కుల వేదిక

జమ్మికుంటలోని తన ఇంట్లో ఉన్న మహమ్మద్ హుస్సేన్‌ను సోమవారం తెల్లవారుజామున పోలీసులు దౌర్జన్యంగా చొరబడి జీపులో ఎక్కించుకొని వెళ్లిపోయారని మానవ హక్కుల వేదిక ఒక లేఖలో వెల్లడించింది. మఫ్టీలో వచ్చినవాళ్లు పోలీసులమని చెప్పటం తప్ప, ఎక్క డి నుంచి వచ్చారు?, ఎందుకు తీసుకెళ్తున్నారో కనీసం చెప్పలేదని మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ర్టాల సమన్వయ కమిటీ సభ్యుడు ఎస్ జీవన్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. మహ్మద్ హుస్సేన్ పదేళ్లుగా సాధారణ, చట్టబద్ధమైన జీవనం సాగిస్తున్న సీనియర్ సిటిజన్ అని, ఒక పాత పరిచయస్తునికి కోర్టులో ష్యూరిటీ పడ్డాడనే ఏకైక కారణంతో పోలీసులు ఇలా అక్రమ పద్ధతుల్లో పట్టుకెళ్లడం పౌర హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పాలకులు వెంటనే కల్పించుకొని పోలీసుల దౌర్జన్యాన్ని ఆపించి హుస్సేన్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### హుస్సేన్ ప్రాణాలకు ప్రభుత్వానిదే బాధ్యత : హరీశ్

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : పదేండ్లుగా జన జీవన స్రవంతిలో ఉన్న మహ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ ప్రాణాలకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. హుస్సేన్ అరెస్టు తీరును ఖండిస్తూ సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. మహ్మద్ హుస్సేన్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మానవ హక్కులు, ప్రజా సంఘాల నేతలు ఆరోపిస్తున్నారని చెప్పారు. తక్షణమే డీజీపీ ఈ వ్యవహారంపై స్పందించి హుస్సేన్ ఆచూకీపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పుకొంటూ అక్రమ నిర్బంధాలు, అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. ప్రజా సంఘాల లేఖను ఎక్స్‌లో పోస్టు చేశారు.


సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | పివిఆర్ ఎర్రమంజిల్ (4DX తెలుగు) | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | పివిఆర్ - మూసారంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎంక్యూబ్ - అత్తాపూర్ | పివిఆర్ ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | ఐనాక్స్ - బంజారాహిల్స్
ఏషియన్‌రాధిక - కాప్రా | పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
జెపి ఎ/సి - చందానగర్ | పివిఆర్ ATRIUM మాల్ - గచ్చిబౌలి | ఎం.పి.మాల్ - కాచిగూడ
షా కాంప్లెక్స్ - చింతల్ | పివిఆర్ ఎస్‌2 ఎ/సి - మల్లాపూర్ | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీపోలిస్ లులు మాల్ - కూకట్‌పల్లి | అశోక ఎ/సి - వై.జంక్షన్
ఎం.జె.ఆర్ - నారపల్లి | సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి | ఎఎంఆర్ - మౌలాలి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సినీపోలిస్ డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్
పివిఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ | సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీపోలిస్ సుధ ఎ/సి - శాలిబండ | సినీ స్క్వేర్ - ఉప్పల్
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | టివోలి ఎ/సి - సికింద్రాబాద్
పివిఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి (4DX తెలుగు) | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - చందానగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్: 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్: 295/-, 350/-
UNANIMOUS EPIC BLOCKBUSTER




సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ప్రశాంత్ - సికింద్రాబాద్ | BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్ | శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
11.00,2.15,2.30,6.15,9.20,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
సాయిరంగ - మియాపూర్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
విజేత ఎ/సి - బోరబండ | రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
సుష్మ ఎ/సి - వనస్థలిపురం | స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | MRR సాయిరాం - పోచంపల్లి
వైజయంతి - నాచారం | రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
సూపర్ ఎ/సి - బాలాపూర్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
అలంకార్ - లంగర్‌హౌస్ | శ్రీకృష్ణ ఎ/సి - హోలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం | వెంకటసాయి ఎ/సి - కీసర
భుజంగ ఎ/సి - జీడిమెట్ల | రాఘవేంద్ర - బీబీనగర్
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ | VLS శ్రీదేవి - చిలకలగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | వెంకటేశ్వర - గుమ్మడిదల
సెన్సేషన్ - ఖైరతాబాద్ (3డి హిందీ) 11.00,2.30,6.30,10.00
రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ (3డి హిందీ)
3డి తెలుగు వెర్షన్
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్ తెలుగు 3డి: 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC సంగీత - ఆర్.సి.పురం
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్ | SVC ఈశ్వర్ - అత్తాపూర్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11.45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డి) 10.30 (హిందీ 2డి) 12.05, 7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00
పివిఆర్ నెక్స్ గలేరియా ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డి) 9.40,10.00,1.10,1.20, 4.05,7.15,7.25,11.00,11.10 (తెలుగు 2డి) 9.20,10.40,1.05, 4.30,7.35,11.20 (హిందీ) 10.20,12.45
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డి) 10.45,1.15,2.30, 6.15,9.15,10.00 (తెలుగు 2డి) 11.45,3.30,7.15,11.00PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ (తెలుగు 3డి) 10.45,1.15,2.30,6.15,9.15, 10.00 (తెలుగు 2డి) 11.45,3.30,7.15,11.00
ఎఎఎ - అమీర్‌పేట్ 9.45,11.30 12.05,3.00,3.20,3.35,6.307.10,10.15,10.40 (హిందీ 2D) 11.25, 2.55,
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ (4DX తెలుగు) (తెలుగు 3డి) 11.25,3.10,3.40,6.55, 7.25,10.40 (తెలుగు 2డి) 9.15, 9.45,11.45,1.00,4.45,6.15 6.45,10.00,10.30,11.00
ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డి) 10.15,10.50,2.30, 3.30,6.15,7.15,10.00,10.40
GLOBAL CINEMAS LLP